నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ 1
మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

## తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో కృషి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



వేసవికాలంలో గ్రామాలలో కావునటి సమస్యలు రాకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో దేవన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రామ్ కొండ కాలనీలో తాగునీటి సమస్యల పై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యా న్మాయం చర్యలు తీసు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ మధులేటి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యవసాయ కూలీ మృతి..

- పుట్ట కూటికోసం వచ్చి అనంత లోకాలకు.



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రానికి సమీపంలో గల గుజ్జరి యాదగిరి వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ కూలీ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, సంఘటన స్థలంలో చూసినవాళ్లు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన పాపయ్య (58). వ్యవసాయ కూలీ అదే గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి వద్ద ఊరుకొండ సమీపంలోని వ్యవసాయ పొలంలో వరి చేను కోసేందుకు వచ్చి గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు వెళ్లాడని వారు తెలిపారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్నా పాపయ్య అర్ధాంతరంగా చనిపోవడంతో కుటుంబ సభ్యులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తై బజార్ రద్దు నిర్ణయం పై టీఎఫ్టీయూ హర్షం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పేదలకు భారంగా ఉన్న తై బజార్ ను రద్దు చేస్తున్నట్టు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడాన్ని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య (టీఎఫ్టీయూ )మహబూబ్ నగర్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.విజయ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు చిన్న వ్యాపారస్తులు, వ్యాపారం నడవకున్న తైబజారు కట్టే నిబంధన తోటి వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక శాసనసభ్యులు యన్నం శ్రీవాస్ రెడ్డి రద్దు చేయడం పట్ల చిన్న వ్యాపారులు, హర్షం తెలుపుతున్నట్టు వారు ప్రకటించారు. ఈ నిర్ణయం వీధి వ్యాపారులకు చిన్న వ్యాపారులకు బాసటగా నిలుస్తుందని వారు కొనియాడారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా

నవతెలంగాణ మహబూబ్ నగర్

నేడు జరగాల్సిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ను ఈసీ ఆదేశాల మేరకు వాయిదా వేయాలంటూ వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ చేయవద్దంటూ ఆదేశించినట్లు వారు వెల్లడించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాయిదా వేశామన్నారు.తిరిగి జూన్ 2న ఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని కొండెడ్డిపల్లి శివాలయం వద్ద సోమవారం నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు. పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు,హోమాల్లో పాల్గొని ,దాతల సహాయంతో భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,పండితులు శర్మ, ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి,డీటీ వీరేశం,బోయిని శ్రీనివాస్,వార్డన్ శ్రీనివాస్,సదాశివ భజన మండలి భక్తులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల జీతాలు విడుదల చేయాలి

- ఐఎఫ్టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో యశోదమ్మకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ హాజరై మాట్లాడారు ఎన్నో ఏళ్లుగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమన్నారు. వీరు లేకుంటే గ్రామాలు మురుగుతో దుర్వాసన విడుదలతుందన్నారు. వీరికి జీతాలు రాకపోవడంతో కుటుంబాలు పోషణకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.వెంటనే విడుదల చేయాలని కోరారు లేనిచో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ధర్పల్లి బాలకృష్ణ, వెంకటయ్య, రాములు ,లక్ష్మమ్మ ,రాములమ్మ, లక్ష్మమ్మ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## 6 న కవి సమ్మేళనం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ సాయంత్రం 4గంటలకు వాగ్దేవి జూనియర్ కళాశాలలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఎం డి ఖాజామైనోద్దీన్, కొప్పోలు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా టి.భాస్కరయ్య, ముఖ్య అతిథిగా డా.నాయి కంటి నరసింహశర్మ, ఆత్మీయ అతిథిగా విజేత వెంకట్ రెడ్డి, కవి సమ్మేళనం నిర్వహణ వహీద్ ఖాన్, ఆహ్వానం ఆర్ .ప్రమోద్ కుమార్, సమన్వయం కొప్పోలు యాదయ్య చేయనున్నారని పేర్కొన్నారు. కావున కవి మిత్రులందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కవితా గానం చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు. పాల్గొన్న కవి మిత్రులందరికీ ప్రశంసా పత్రము, శాలువాతో సత్కారం చేయబడునని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## భగభగమంటున్న మండుటెండలు.

- ఎండలకు ముసుకులు, తప్పని గొడుగులు



నవతెలంగాణ- బాలానగర్

మండుటెండలకు ప్రజలు అల్లాడుతున్నారు జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికుల సైతం ముసుకులు గొడుగులు వాడుకుంటున్నారు. రహదారి పైన గ్రామాలలో నకిలీ కూల్‌డింక్స్, వాటర్ బాటిల్స్, మిక్స్ జ్యూస్ ,కొబ్బరి బోండాలు ఎక్కువగా సేవిస్తున్నారు శరీరానికి హానికరం అన్నప్పటికీ తిప్పలు తప్పడం లేదు దాహం తీర్చుకునేందుకు ఏదైతే ఏముంది ఆయన శైలులో ప్రయాణికులు సేవిస్తున్నారు. వ్యవసాయ పొలంలోపని వ్యవసాయ పొలంలో పనిచేసే కార్మికులు పరిస్థితి చెప్పనక్కరలేదు. పైన వెండా కింద నేలకాలడంతో కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మార్చి ఒకటి నుండి జులై వరకు సూర్యుడు ఆకాశానికి భూమికి నిట్టనిలారుగా ఉండటంతో ఆకాశము భూమి వేడిమితో అల్లాడుతుంది. దీంతో జూలై వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొందరు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసేవారు ఏసీలు పెట్టుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ కూలీల కైతే అనేక ఇబ్బందులు పడుతున్నారు.

# పనులు ఫుల్ ..నిధులు నిల్

గ్రామ పంచాయితీ సర్పంచుల పదవీకాలం ముగిసి నెల రోజులు గడిచిపోయింది. వేసవికాలం ప్రారంభంలోని గ్రామ ప్రథమ పౌరుడి పాలన మూయడంతో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి గజిటెడ్ ప్రత్యేక అధికారుల పాలనకు ఆదేశించింది. జిల్లాలో మండుతున్న ఎండలు ఒకవైపు తాగునీరు సమస్య లు మరోవైపు ప్రతిరోజు గ్రామాలలో చేయవలసిన ఫుల్ నిధులు మాత్రం నీళ్లు అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న 441 గ్రామ పంచాయతీల పరిపాలనపై ప్రత్యేక కథనం.

- కార్యదర్శుల పైనే పంచాయితీల భారం
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ప్రత్యేక అధికారులు
- 20 నెలలుగా నిలిచిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు
- చిన్న గ్రామపంచాయతీలో కష్టంగా మారిన పారిశుధ్య



నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కరువుకు కష్టాలకు నిలయంగా ఉంటుందని అందరికీ తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం కొత్తగా 500 జనాభా కలిగి ఉన్న తాండాలను, గూడాలను కలిపి గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేసింది. సర్పంచ్ ఉప సర్పంచ్ కలిపి చెక్ పవర్ ఇస్తూ పరిపాలన సాగింది. ఈ ఏడాది ఫిబ్రవరి తో సర్పంచుల పాలన కాలము ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనకు ఆదేశించింది. ముందే వేసవికాలం గ్రామాలలో త్రాగునీటి సమస్య ముందుకు వస్తుందని విషయం అందరికీ తెలుసు. దీనికి తోడు ప్రతిరోజు గ్రామములో చెత్త సేకరించడం రోడ్లు డ్రైనేజీలను శుభ్రం చేయడం నిత్యం సాగే పనులు. గ్రామపంచాయతీ నిధుల ద్వారానే తక్కువ వేతనాలతో కొంతమంది కార్మికులతో ఇంతకాలం పనులు సాగిస్తూ వచ్చారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు గ్రామాలకు 20 నెలలుగా రావడం లేదు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రెండు లేక మూడు నెలలకొక్కసారి వచ్చే నిధులు కూడా ఇప్పుడు రావడం లేదు మేజర్ మధ్యతర గ్రామపంచాయతీలలో కొంత ఆర్థిక ఇబ్బందులు లేనప్పటికీ చిన్న గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొని ఉంది. వందకు పైగా ఉన్న చిన్న గ్రామపంచాయతీలలో నిధులు పూర్తిగా లేవు. మేజర్ గ్రామపంచాయతీలో జీతాలు, ట్రాక్టర్ నిర్వహణ ఇతర ఖర్చులకోసం చెక్కులు బ్యాంకులో వేసిన వెంటనే మంజూరు కావడం లేదని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండడం వలన ప్రస్తుతం అన్ని పనులు వారే బాధ్యత తీసుకొని సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నారు. ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ కేవలం ఫోన్లో సమాచారం తీసుకుంటూ ప్రేక్షక పాత్ర వయిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మొదలు కొని మండల అధికారుల వరకు ప్రతిరోజు సమీక్షలు నిర్వహిస్తున్న నిధులు గ్రామాలకు ఇప్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని గ్రామపంచాయతీ లో పనిచేసే అధికారుల ఆవేదన. మోటార్ల రిపేర్లు, ట్రాక్టర్ల నిర్వహణకు అయ్యే భారము ప్రతినెల డబ్బుతో కూడుకున్న విషయం. ప్రస్తుతం నడుస్తున్న పనులు కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అడపా వచ్చే నిధులతోటే పనులు సాగిస్తున్న అంటూ పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. గడిచే నెల రోజులుగా జిల్లాల్లోని మొత్తం 441 గ్రామపంచాయతీలలో ప్రజలకు ప్రతినిత్యం అవసరమైన పనులు అవసరాలను తీరుస్తూ పంచాయితీ కార్యదర్శి సఫలీకృతం అయ్యారని రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు. వచ్చే మరో 40 రోజులు ఎండల తీవ్రత మంచినీటి సమస్య నుండి ప్రజలకు ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు తీసుకునే విధంగా పై అధికారులు ఆదేశిస్తున్న నిధులు పెద్ద సమస్య గా ఉందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.











### కేంద్ర ఆర్థిక సంఘం నిధులే దిక్కు....

సర్పంచుల కాలపరిమితి ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన వచ్చి 30 రోజులు గడిచిపోయింది. సర్పంచుల పాలనలోని రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయినాయి. కేవలం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి వచ్చి నిధులతోటే పనులు జరిగేవి. ప్రస్తుతం అధికారుల పాలనలో ప్రతి గ్రామంలో ఆర్థికంగా నిధులు లేక ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

శివ ప్రసాద్ ,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు.

## పెబ్బేరులో భారీ అగ్ని ప్రమాదం

- వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లో చెలరేగిన మంటలు
- 10 కోట్ల విలువగల గన్ని బ్యాగులు దగ్ధం
- 3 ఫైర్ ఇంజన్లు, వాటర్ ట్యాంకులతో మంటలు అదుపు
- సంఘటన స్థలాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ నాగేష్ గౌడ్, సివిల్ సప్లై అధికారులు



నవతెలంగాణ- పెబ్బేరు

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆర్టీసీబస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాముల్లో మంటలు చెలరేగాయి. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా పొగలు కమ్ముకొని భారీగా మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న మార్కెట్ అధికారులు రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు ఫైర్ ఇంజన్లకు సమాచారం అందించారు. వనపర్తి నుంచి వచ్చిన మూడు ఫైర్ ఇంజన్లు మంటలను అదుపు చేసినప్పటికీ గోడౌన్‌లో ఉన్న గన్ని బ్యాగులు పూర్తిగా కాలి పోయాయి. గోదాముల పైకప్పు పూర్తిగా దగ్ధమైంది. దీంతో గోడలు సైతం భారీగా దెబ్బ తిన్నాయి. రైస్ మిల్లర్లకు సంబంధించిన సుమారు ఐదు కోట్ల విలువైన సీఎంఆర్ వరి ధాన్యం బస్తాలకు సైతం పొగలు కమ్ముకున్నాయి.వరి ధాన్యం కాలిపోకుండా అధికారులు ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు.మూడు ఫైర్ ఇంజన్ లతోపాటు మున్సిపాలిటీ వాటర్ ట్యాంకులు, ఏబిడి ఆల్కహాల్ కంపెనీకి సంబంధించిన వాటర్ ట్యాంకర్లు తెప్పించి మంటలను అదుపు చేశారు.సుమారు 10 కోట్ల విలువగల గన్ని బ్యాగులు పూర్తిగా కాలి పోయాయి. గోడౌన్ కు కరెంటు లేదని షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని మార్కెట్ అధికారులు చెప్పారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



### ప్రమాదంపై అనుమానం వ్యక్తం చేస్తున్న ప్రజలు

వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే నిప్పు పెట్టి ఉంటారని దీనిపై ప్రభుత్వం విచారణ చేయాలని ప్రజలు అంటున్నారు.

### సీసీ కెమెరాలు లేని లోటు

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కోట్లాది రూపాయల విలువైన వరి ధాన్యం గండి బస్తాలు నిల్వ ఉంటాయి. కోట్లాది రూపాయల విలువైన సామాగ్రి ఉన్నప్పుడు సీసీ కెమెరాలు లేక పోవడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి సీసీ కెమెరాలు పెట్టి ఉంటే ప్రమాదానికి కారణాలు తెలిసి ఉండేది.

### సంఘటన స్థలాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ నాగేష్ గౌడ్

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్లో అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ నాగేష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని నివారించే ఏర్పాటు చేశారు. సివిల్ సప్లై ఏడి స్వరణ్ సింగ్ ఆర్డీఓ పద్మావతి తహసీల్దార్ లక్ష్మి మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి మున్సిపల్ ప్రజా ప్రతినిధులు మంటలను అదుపు చేసేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెయింట్ కలెక్టర్ నాగేష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే వరి ధాన్యం కొనుగోలు కోసం 12 లక్షల 80 వేల గన్ని బ్యాగులు నిల్వ చేసినట్లు తెలిపారు. దాదాపు పది కోట్ల విలువగల గన్ని బ్యాగులు పూర్తిగా కాలిపోయాయి అన్నారు. రైస్ మిల్లర్ల కు సంబంధించిన వరి బ్యాగులు ఉన్నాయని వాటికి మంటలు అంటుకోకుండా ఫైరింజన్లతో నీటీ ట్యాంకర్లతో మంటలను అదుపు చేస్తున్నట్లు జెసీ చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసు కుంటామని గోడౌన్ లో కూడా వారిగా దెబ్బతి న్నాయని జాయింట్ కలెక్టర్ చెప్పారు. గోడౌన్లకు సమీపంలో ఉన్న నివాస గృహాలలో ఉన్న ప్రజలను ఖాళీ చేయించామని మంటల వల్ల వచ్చే పొగతో ప్రజలు ఇబ్బందులు వెళతారని ఉద్దేశంతో వారిని ఖాళీ చేయించినట్లు నాగేశ్వరావు చెప్పారు. సూమారు హరినాద్, రవికుమార్,సాయన్న రైతుల విలువ 5లక్షల పంట నష్టం అయినట్టు తెలిపారు.



## గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలే

- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి
- ఈనెల 3 నుంచి పార్లమెంట్ పరిధిలో ఆదివాసి కాంగ్రెస్ విజయయాత్ర
- జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షుడు లింగంనాయక్





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశంలో గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని సీడబ్ల్యూసీ ప్రత్యేక, ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు లింగంనాయక్ అధ్యక్షతన ఎస్టీసెల్ పార్లమెంటరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను ఎస్టీజాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించింది దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీయేనని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అన్ని విదాల కృషి చేశాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రాంమందిర్ విగ్రహప్రతిష్టలో రాష్ట్రపతికి దూరం పెట్టారని అన్నారు. పార్లమెంట్ భవన్ ప్రారంబోత్సవంలో రాష్ట్రపతికి ఆహ్వానించక పోవడాన్ని బట్టి చూస్తే గిరిజనుల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనులు బీజేపీకి తగిన బుద్ధిచెప్పాలి కోరారు. జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ అధ్యక్షులు లింగంనాయక్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఆదివాసి కాంగ్రెస్ విజయయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 750 గిరిజన తండాల్లో ఎన్నికలు ముగిసే వరకు యాత్ర చేపడుతామని అన్నారు. యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్యారెంటీ పథకాల్లో, ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేస్తున్నామని, ఈ విషయాలను గిరిజనులకు వివరిస్తామని తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కన్వీనర్లు గోపాల్ నాయక్, గంగ్యానాయక్ వైస్ చైర్మన్ శేఖర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవినాయక్ మండల అధ్యక్షులు తులసిరాంనాయక్ తోపాటు పార్లమెంట్ పరిధిలోని మండలాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంట్లో గెలిచి రచ్చ గెలుసు అరుణమ్మ

- ముఖ్యమంత్రి విమర్శించే స్థాయికి నీవు రాలేదు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బీజేపీ తరపున పార్లమెంటు టికెట్ తెచ్చుకున్న నీకు మీ పార్టీలోని నాయకులు ఎవరు సహకరించ లేదని, అసూయతో మా ముఖ్యమంత్రి పై విమర్శలు చేస్తున్నావని, ముందు నీవు ఇంట్లో గెలిచి రచ్చ గెలవాలని డీకే అరుణమ్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి, అర్హత డీకే అరుణకు లేదంటూ, ముఖ్యమంత్రి కాలిగోటికి డీకే అరుణ సరిపోరంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుని డీకే అరుణ మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారు అన్నారు., ముఖ్యమంత్రిని విమర్శిస్తే మీడియా దృష్టిలో పడొచ్చు అన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారిని డీకే అరుణ విమర్శిస్తున్నారని అరుణ తీరుపై ఆయన మండిపడ్డారు, డీకే అరుణ బిజెపి పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని, డీకే అరుణ కు బిజెపి కార్యకర్తలే సహకరించడం లేదని, డీకే అరుణ తీరు బిజెపి కార్యకర్తలకు కూడా నచ్చడం లేదని పేర్కొన్నారు, మరోసారి ముఖ్యమంత్రి గారి పై విమర్శలు చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని డీకే అరుణను హెచ్చరించారు. డీకే అరుణకు, డీకే అరుణ తండ్రికి, తమ్ముడికి ఎమ్మెల్యేలను చేసి, మంత్రిగా చేసి వారికి, వారి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం డీకే అరుణ అవకాశవాద, వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా పాలమూరు జిల్లాకు డీకే అరుణ చేసింది ఏమీ లేదని, ఆమె మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆమె భర్త చేసిన లిక్కర్ దందా, సారా దందా, కాంట్రాక్టర్లను బెదిరించడం లాంటి అరాచకాలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలు మర్చిపోలేదని అన్నారు, గత పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి మోడీ చేసిందేమి లేదని తెలిపారు, డీకే అరుణ బీజేపీలో చేరి జాతీయ పదవి తెచ్చుకున్నారు తప్ప మహబూబ్ నగర్ జిల్లాకు డీకే అరుణ ఏం సాధించారని ప్రశ్నించారు. వంద రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటే, డీకే కళ్ళు మండుతున్నాయన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డీకే అరుణ పోటీనే కాదని, రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు, డీకే అరుణను చిత్తుగా ఓడించి పాలమూరు పార్లమెంట్ ప్రజలు డీకే అరుణ ను రాజకీయ సమాధి చేయబోతున్నారన్నారు. డీకే అరుణ ఒక లిఅవుట్ డేటెడ్‌లి పొలిటిషన్ అని, గద్వాలలో బిజెపి పార్టీని, బీఆర్ఎస్ కు తాకట్టు పెట్టిన విలువలు లేని రాజకీయ నాయకురాలు డీకే అరుణ అని జియంఆర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మారే డీకే అరుణకు రాహుల్ గాంధీ గారి పేరు ఎత్తే అర్హత కూడా లేదని జియంఆర్ గారు మండిపడ్డారు.తదనంతరం మాట్లాడుతూ కేసీఆర్ కు అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ రైతుల గురించి ఆలోచించని కేసీఆర్.. నేడు పంట పొలాలను పరిశీలించడం విడ్డూరంగా ఉందన్నారు. గతేడాది వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోతే పరిహారం ఇవ్వని పిట్టల దొర కేసీఆర్.. ?రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ , టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి , మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనిత , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం ఏప్రిల్ 02, 2024 www.navatelangana.com

## కిసాన్ సెల్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - ఆత్మకూర్

కిసాన్ సెల్ నూతన కమిటి సోమవారం బాలకిష్ట పురం లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , మండల కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, పాండురంగ గ్రామ ప్రెసిడెంట్ గంగ్య నాయక్ , గ్రామ కాంగ్రెస్ నాయ కులు అధ్వరంలో నూతన కమిటీని వేశారు. జంగం వెంకటేష్- అధ్యక్షుడు, శివుడునాయక్- ఉపాధ్యక్షుడు, జహంగీర్- ఉపాధ్యక్షుడు, మొబైల్ కాజా-ప్రధాన కార్యదర్శి,డీ.కే. శివ నాయక్-కోశాధికారి,. రవి కుమార్-కార్యదర్శి, చాంద్ పాషా, మన్యం నాయక్, కుమ్మరి శీను,హరిజన్ తిరుపతి, మొబైల్ బషీర్,ఎరుకల నరసింహలను ఎన్నుకున్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి పట్టణానికి చెందిన ఖాజా బాబా గుండె సంబంధిత ఇబ్బందితో హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్న విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలుసుకొని సోమవారం ఆసుపత్రికి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని అతనికి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఏమి బాధ పడవద్దని ఏలాంటి పరిస్థితి లో లైన నేను నీకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు ఆయన వెంట శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ కేంద్రాన్ని పునరుద్ధరించాలి




నవ తెలంగాణ - ఆత్మకూరు

అమరచింతలో శాశ్వత ఆధార్ కేంద్రం అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపాలిటీ కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం ఏడాది దాటిన అందుబాటులోకి రాక పోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి! పాలకులు పట్టించుకోకపోవడం వలన అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారేమో అని ప్రజలు అంటున్నారు. శాశ్వత ఆధార్ కేంద్రం బంద్ కావడం వలన ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్‌లో పేర్లు మార్పులు చేర్పుల విషయంలో ఇతర మండలంలో ఉన్న ఆత్మకూర్ చిన్నచింతకుంట లో ఆధార్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు దీంతో డబ్బు తో పాటు సమయము వృధా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు అధికారుల సైతం అమరచింత శాశ్వత ఆధార్ కేంద్రంను పునరుద్ధరించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు శాశ్వత ఆధార్ కేంద్రం విషయంలో తాసిల్దార్ కి పలుమార్లు వినతిపత్రం సమర్పించినప్పటికీ ఆధార్ సేవలు అందుబాటులోకి రాకపోవడం పాలకుల నిర్లక్ష్యా వైఖరికి సిగ్గుచేటు అంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా అధికారులు పాలకులు చొరవ చూపించి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అమరచింతలో శాశ్వత ఆధార్ కేంద్రంలో సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమాదాస్పద స్థితిలో వివాహిత మృతి

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం అనుమాదాస్పద స్థితిలో వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణంలో పాత చౌడేశ్వరి ఆలయం సమీపంలో సరస్వతి 29 అనే వివాహిత మహిళ ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## వాహనాల తనిఖీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని కొత్తకోట వై జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏటువంటి ధ్రువపత్రాలు లేని 40 బైకులు, 5 కార్లు, 5 ఆటోలపై జరిమానా విధించినట్లు పోలీస్ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐ టి శివకుమార్ ,ఎస్సై నరేందర్, పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలి

- తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్

నవతెలంగాణ- ఆత్మకూరు

పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం వనపర్తి జిల్లా స్థానిక సంస్థల ప్రత్యేక జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంలో, జిల్లా వ్యాప్తంగా మెజార్టీ గ్రామాల్లో రెండు నుంచి ఐదు నెలల జీతాలు పెండింగ్లో ఉందని తెలిపారు. వివిధ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల ద్వారా మా దృష్టికి వచ్చింది .ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో పెండింగ్ జీతాలు లిస్ట్ లిఖితపూర్వక ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు నెలలు నెలలు పెండింగ్ పెట్టడం భావ్యం కాదని, వాళ్ళ జీతాల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధి నుంచి ట్రాన్స్ఫర్ చేసి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే పెండింగ్ జీతాలు అన్నిటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రతంగా ఉండడం వలన ఉదయం 5 గంటల నుంచి 12 గంటల వరకే పని చేయించాలని కోరగా కచ్చితంగా పంచాయతీ కార్యదర్శులకు చెప్పాలని కోరగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33 కోట్ల రూపాయలు జీతాలు పెండింగ్లో ఉన్నాయి ఇలా ఉంటే కార్మికులు ఏం తిని బతకాలని నాయకుల ఆవేదన వ్యక్తం చేయగా కచ్చితంగా జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎదుట్ల కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి గణేష్, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి సి.రాజు, వివిధ మండల నాయకులు గోవిందమ్మ, రాజు,గట్టమ్మ, కురుమయ్య,రామచంద్రయ్య ,రాములు, వెంకటయ్య, అలివేల దేవమ్మ, అశోక్‌లి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వాలి



నవతెలంగాణ - ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు గ్రామంలో ఉపాధి కూలీలతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ. మార్చ్ ఏప్రిల్ మే నెలలకు సంబంధించిన ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ అమలుపరచాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా టెంట్ సౌకర్యం మంచినీటి వసతి.%ఉక్మా% ప్యాకెట్ల పంపిణీ.ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. పనిచేసి ఆరువారాలవుతున్న కూలీలకు కూలి డబ్బులు రావడంలేదని కూలీలు ఆవేదన వెలిబుచ్చారు. చేసిన పనికి వారం వారం పేస్లిప్పులు తప్పనిసరిగా కూలీలకు అధికారులు అందజేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి పనులు చేసినప్పటికీ కూలీలు రాకపోవడంతో ఉపాధి పనుల పట్ల కూలీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు కావున వెంటనే బకాయిలన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.మరియు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 12,000 అందిస్తామన్న హామీని అమలు పరచాలని కోరారు జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిచో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బుర్రల అంజి. రాజేశ్వర్ రెడ్డి చిన్న నాగన్న. పద్మ అనంతమ్మ. నర్సింహా రెడ్డి. నూర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ భర్త పై కలెక్టర్‌కు మహిళా సంఘాల ఫిర్యాదు



నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ ఐక్య మహిళా సంఘం అధ్యక్షురాలు తో పాటు ఎంపీటీసీ భర్త వెంకటయ్య నాయుడు పై మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో మహిళ సంఘాలలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఆ గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలతో ఎంపీటీసీ భర్త వెంకటయ్య నాయుడు కుమ్మక్కు అయ్యాడని తెలిపారు. ఆమెకు మద్దతు ఇచ్చి గ్రామంలో ఉన్న మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. మహిళా సంఘాలలో ఆయన పెత్తనం చెలాయిస్తూ ఎక్కడైనా వెళ్లి ఫిర్యాదు చేయాలన్న మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు.గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఈరోజు అధికారం లేదని రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహిళలని చూడకుండా మమ్మల్ని ఇబ్బంది పెట్టి మమ్మల్ని నష్టపరిచిన వారిపై చర్య తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి డీఆర్డీఓ తో మాట్లాడి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, మూడు రోజుల్లో ఉన్నత స్థాయి అధికారుల సమక్షంలో కమిటీ వేసి తాటిపాముల గ్రామంలో ఈ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

## నూతన గృహప్రవేశాలలో నాయకులు హాజరు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత యూత్ కాంగ్రెస్ నాయకులుశ్రీరామ్ నరేష్ యాదవ్ గృహప్రవేశానికి హాజరై విందులో అధికార ప్రతినిధి చైర్మన్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ కే. నాగరాజు గౌడ్ హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఅయూబ్ ఖాన్, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుతులసి రాజ్ యాదవ్ , ఆత్మకూరు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు" రహమతుల్లా, అమరచింత బీసీ సెల్ మండల అధ్యక్షులు పోషి గారి విష్ణు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు,హనుమంత్ నాయక్, అమరచింత టౌన్ కార్యదర్శి నాగు నాయక్ , కిసాన్ సెల్ అమరచింత మండల అధ్యక్షులులక్ష్మీకాంత్ రెడ్డి , ఆత్మకూర్ టౌన్ మైనార్టీ యూత్ అధ్యక్షులు రఫీ, యూత్ కాంగ్రెస్ మక్తల్ ఏవైసీ సెక్రెటరీ గడ్డం శ్రీకాంత్ , యూత్ కాంగ్రెస్ ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు ఏస్. వంశీ , వీరేష్ గౌడ్, అమరచింత కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, బంధుమిత్రులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఆత్మకూరులో పట్టణంలోని భార్గవ్ నగర్ నందు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు నూతన గృహ ప్రవేశానికి పలువురు నాయకులు హాజరు అయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన సంఘ నాయకులు తులసిరాజు, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నాయకులు గాలి పంపు శ్రీనివాసులు, ఎస్టిడి శ్రీనివాసులు, పంఢ్ల బుచ్చన్న, సోంబాబు, జంగం వెంకటేష్, పలువురు నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాంకు ఘన సన్మానం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జోగులాంబ గద్వాల జిల్లాకు వెళుతున్న ప్రొఫెసర్ కోదండరామ్ ను వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా కొత్తకోట బైపాస్ రోడ్డు నందు సోమవారం స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జేఏసీగా ఏర్పడి సకల జనుల సమ్మెతో అన్ని పార్టీలను మమేకం చేసి తెలంగాణను సాధించిన కోదండరాం తెలంగాణ కొరకు ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకున్న తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ఉద్యమకారులను అనగదొక్కారని అయినా ఆయన దీనికి బెదరకుండా తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపారని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేశాడని ఆయన అన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ ఆకాంక్ష మేరకు తెలంగాణ ఉద్యమకారుడైన కోదండరాంకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ ఇచ్చి విద్యాశాఖ ఇవ్వాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి రఘునాయుడు మాజీ కౌన్సిలర్ చుక్కా రాజు వాల్మీకి జిల్లా కన్వీనర్ మండల దేవన నాయుడు డి లింగస్వామి గౌస్ తదితరులు పాల్గొన్నారు

## ఒలంపియాడ్ పరీక్షలలో పెబ్బేర్ విద్యార్థుల ప్రతిభ




నవతెలంగాణ - పెబ్బేరు

రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో పెబ్బేరు మాస్టర్ మైండ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డిలు తెలిపారు. హైదరాబాద్ ,భారతీయ విద్యా భవన్ లో ఆదివారం రాత్రి జరిగిన ఈ అభ్యాస్ 10 వ అవార్డుల ప్రధానోత్సవం లో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన మాథ్స్,సై న్స్ మరియు రీజనింగ్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో ఒకటవ ,రెండవ మరియు మూడవ ర్యాంకులను వివిధ విభాగాలలో కైవసం చేసుకున్నారు. ఇట్టి విద్యార్థులను ఇస్రో, బెంగళూరు చంద్రయాన్ 3 మరియు ఆదిత్య %బా% 1 మిషన్లలో భాగమైన సీనియర్ సైంటిస్టులు శ్రీ హరినాథ్, శ్రీ రవి కుమార్ పాల్గొని విద్యార్థులను మోమెంటులతో సత్కరించి అభినందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్, డైరెక్టర్ లావణ్య రంగారెడ్డి ని లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఫర్ ది ఇయర్ 2024 తో ఘనంగా సత్కరించడం జరిగినది. ఇంతటి ఈ ఘనవిజయాలకు కారణమైన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తమ యొక్క అభినందనలను తెలిపారు.



## ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి..




నవతెలంగాణ వెల్దండ

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు.సోమవారం పెద్దాపూర్ పాఠశాలలో తలారి వెంకటయ్య పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభకు ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎంఈఓ శంకర్ నాయక్, పాఠశాల హెచ్ఎం చంద్రులు మాట్లాడుతూ.. వెంకటయ్య ఉపాధ్యాయుడు పని చేసిన పాఠశాలకే గుర్తింపు తేవడంతోపాటు అనేకమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన పలుమార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారని వారు గుర్తు చేశారు. శేష జీవితంలో కూడా ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు , సలహాలు ఇవ్వాలని వారు కోరారు.విద్యార్థులు తమ ఆట పాటలతో పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో అలరింప చేశారు. పదవి విరమణ వీడుకోలు సన్మాన సభ కార్యక్రమానికి వెల్దండ,కల్వకుర్తి మండలాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు , రిటైర్ ప్రధానోపాధ్యాయులు వనజ ,జహంగీర్ ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు చిన్నయ్య, రాజేందర్,నాగభూషణం, వెంకట్ రెడ్డి,జైపాల్‌రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడు మాను దీన్నే గ్రామంలో గ్రామ వడ్డెర సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ వడ్డెర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామఅధ్యక్షులుగా, మాయని వెంకటయ్య. ఉపాధ్యక్షులుగా, బోదాస్ వెంకటయ్య, గోవుల ఈదన్న,ప్రధాన కార్యదర్శి, దాసర్ల యాదగిరి. సహాయక కార్యదర్శిగా, దాసర్ల రాజు, జరపటి బాలకృష్ణ. కోశాధికారిగా, పల్లపు చంద్రశేఖర్.గౌరవ అధ్యక్షులుగా, బోధస్ నిరంజన్, దాసర్ల కురుమూర్తి.కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలం వడ్డెర, సంఘం. అధ్యక్షులు, పస్పుల నరసింహ, ఉపాధ్యక్షులు, ఇరగదిండ్ల మల్లేష్, దండగుల మద్దిలేటి. ప్రధాన కార్యదర్శి, జరుపటి రాజు,సహాయక కార్యదర్శి, దారంగుల నరేష్. గ్రామ వడ్డెరులు, తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

- బీఎస్‌వి రామకృష్ణ డిమాండ్!

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్‌రూరల్



టెట్ పరీక్ష ఫీజులు వెంటనే తగ్గించాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు. మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజులు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో టెట్ పరీక్ష ఒక పేపర్ రాస్తే 200,రెండు పేపర్లు రాస్తే 300 రూపాయలు ఫీజు ఉండేదని కానీ, ఇప్పుడు ఒక పేపర్ కు 1000 రూపాయలు అదేవిధంగా రెండు పేపర్ రాస్తే 2000 రూపా యలు ఫీజు పెట్టడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కానీ ఎన్నికల హామీ కి విరుద్ధంగా టెట్ పరీక్షలకు అధిక ఫీజులు పెట్టారని ఈ తెలంగాణ రాష్ట్రంలోని లచ్చలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సన్నద్ధమవు తున్నారని ఇప్పటికే టీఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్ష పేపర్లు లీకేజీ అవడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు చాలా ఆర్థికంగా భారంతో ఉన్నారని టెట్ పరీక్ష పీసు దరఖాస్తుల ప్రక్రియ అయిందని కాబట్టి పేద విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వం ఆలోచించి పాత ఫీజునే తీసుకోవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని దీనివల్ల నిరుద్యోగులకు భారం తగ్గుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని ప్రభుత్వం, అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

## ప్రజావాణికి 14 ఫిర్యాదులు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని ఎస్పీ కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. తగు న్యాయం గురించి -5, భూమి పంచాయతీలు -6, భార్య భర్తల గొడవలు -3 ఫిర్యాలు వచ్చాయి.

## ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

- తెలంగాణ వ్య.కా.సం. జిల్లా అధ్యక్షుడు సి.ఆంజనేయులు



నవతెలంగాణ - ఉప్పునుంతల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు జిల్లాల్లో కనీస వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సి.ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని కాంసానిపల్లిలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు సోమవారం వెళ్లి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18ఏండ్ల క్రితం వామపక్షాల మద్దతుతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఉపాధి చట్టం నిర్దేశించిన కనీస వసతులను కూడా అధికారులు కల్పించడం లేదన్నారు. ఇప్పటి వరకు కూలీలకు గడ్డపార, పారా, తట్టా తదితర పరికరాలు కూడా అందజేయడం లేదని, కనీస అవసరాలు కూడా సమకూర్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పూటలు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. రెండు మూడు నెలల నుంచి చేసిన పనికి కూలి డబ్బులు ఇవ్వలేదని తక్షణమే అధికారులు స్పందించి చేసిన పనికి కూలీలకు ఉపాధి కూలీ డబ్బులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, మండల నాయకులు ఏ.రాములు, గ్రామ నాయకులు కే.సాయిలు, సి.అర్జున్, జి.నిరంజన్, ఎం.శ్రీనివాసులు, బి.తిరుపతయ్య, కే.సాయిబాబు, వి.శ్రీకాంత్, కే.సత్యనారాయణ, జి.రాజు, సీనియర్ మేటు కే.భీమయ్య, వి.ఆనందు, కూలీలు కురవమ్మ, బాలమణి, ఇందిరమ్మ, నిరంజనమ్మ, చెన్నమ్మ, శివరాణి పాల్గొన్నారు.

## నవోదయలో ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరు, తొమ్మిదవ తరగతులలో ప్రవేశానికి గాను ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, ఎంపికైన విద్యార్థుల ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 80మంది విద్యార్థులు, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 9 మంది విద్యార్థుల ఫలితాల వివరాలను నవోదయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు, ఎంపికైన విద్యార్థులకు వారి వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు, చిరునామాకు వాట్సప్ మెసేజ్‌ల ద్వారా, పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి, సంబంధిత ఫారములను పంపుతామన్నారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు నవోదయ విద్యాలయానికి ప్రత్యక్షంగా రావలసిన అవసరం లేదని ఎంపికైన వారందరికి వ్యక్తిగతంగా సమాచారం అందించి ధ్రువపత్రాలను సేకరిస్తామని, అన్ని వివరాలను ఎంపికైన వారందరికి తెలుపుతామని ఆయన తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం బల్మూరుకు చెందిన రేకుల హుస్సేను(50) అనే వ్యక్తి సోమవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం సోమవారం తెల్లవారు జామున వ్యవసాయ పొలంకి వెళ్లి పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. గత రాత్రి కుటుంబ కలహాలు జరిగినట్లు కొందరు చర్చించుకోగా, గతంలో కూడా ఇలా రెండుసార్లు చస్తానంటూ బెదిరిస్తూ ఇంటి నుంచి వెళ్లాడని మరికొందరు తెలిపారు. మూడోసారి ఇలా జరిగిందంటూ బంధువులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మృతునికి భార్య చిట్టెమ్మ, కుమారులున్నారు. కుటుంబ కలహాలే మృతుని మరణానికి దారితీసాయంటూ పలువురు విచారం వ్యక్తం చేశారు.

## సీఓఈ పరీక్షల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బిజినాపల్లి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు చరణ్, రామ్ చరణ్‌లు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సీఓఈ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. పేదింటి విద్యా కుసుమాలు ప్రైవేట్‌కి దీటుగా ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి అభినందించి శాలువాతో సన్మానించారు. సీఓఈ పరీక్షలలో బిజినపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు గౌల్‌దొడ్డి, చిలుకూరు, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదవటానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న వసతులు ఉపయోగించుకుని గొప్ప విజయాలు సాధించినట్లు తెలిపారు. సీఓఈ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడంలో విద్యార్థుల కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. తమ ఉపాధ్యాయుల చొరవతో బిజినపల్లి గురుకుల పాఠశాల జిల్లాస్థాయిలో మంచి పేరు గడిచిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు తమ సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. విజయం సాధించిన విద్యార్థులే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక కేసు నమోదు

నవతెలంగాణ -బల్మూరు

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బిళ్ళకల్ గ్రామానికి చెందిన కొండల్ అనే వ్యక్తి తన సొంత ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఇసుక తరలింపుకు ఎలాంటి పత్రాలు లేనందున ట్రాక్టర్లు, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విషయం సంబంధ ఇసుక తరలింపు దారులు గుర్తించి సంబంధిత పత్రాలు సక్రమంగా చూసుకొని ఇసుకను తరలించాలని సూచించారు.

## బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వి.రాధాకృష్ణ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టిన కొత్త కమిటీరాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల అనుసారం నాగర్‌కర్నూల్ బార్ అసోసియేషన్‌కు నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా కమిటీ సోమవారం కొలువుదీరింది. జిల్లా ప్రధాన కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా వి.రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా వి.రఘునాథ్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఏ.పర్వత రెడ్డి నూతన కమిటీ బాధ్యతలు చేపట్టింది. బాధ్యతలు చేపట్టిన కొత్త కమిటీకి సీనియర్ జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వెంకటరమణ

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా న్యాయవాది వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా కోర్టు ఆవరణలో సోమవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కోట్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ రాజు, జాయింట్ సెక్రటరీగా ఆంజనేయులు, కోశాధికారిగా మల్లేష్ యాదవ్, ప్రశాంత్, ప్రెస్ కార్యదర్శిగా రాంగోపాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

## ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

- కోస ప్రధాన కార్యదర్శి శశికాంత్ వాల్మీ

నవతెలంగాణ- కొల్లాపూర్

మానవ సేవే మాధవ సేవగా భావించి పుట్టి పెరిగిన ప్రాంత ఋణం తీర్చుకునే సంకల్పంతో కొల్లాపూర్‌లోని బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులకు కోస కొల్లాపూర్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఒక ప్రకటనలో తెలుపుతూ ఉచిత పాలిసెట్ కోచింగ్ మెటీరియల్ హాస్టల్ వసతి ఇస్తున్నట్లు కోస ప్రధాన కార్యదర్శి శశికాంత్ వాల్మీకి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 వసంతాలు విజయంతంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈసెట్, పోలిసెట్ కోచింగ్‌లో విజయకేతనం ఎగరావేస్తు, ఎందరో విద్యార్థుల విజయాలకు పునాదిగా నిలుస్తూ, ఎందరో తల్లితండ్రుల మన్ననలు పొందుతు ముందుకు సాగిపోతున్న సాయి మేధా కోచింగ్ సెంటర్ కోటి హైదరాబాద వారి సహకారం ఈ నెల 3న ఉదయం 9గంటలకు శ్రీ వాసవి కళ్యాణ మండపం, కొల్లాపూర్ పాత బస్టాండ్ దగ్గర ఒక మెరిట్ టెస్ట్ నిర్వహించి అందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉచిత పాలీసెట్ కోచింగ్, ఉచిత మెటీరియల్, ఉచిత హాస్టల్ వసతి కల్పించానున్నారు. ఈ సదావకాశాన్ని కొల్లాపూర్‌లోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు. ఈ పరీక్షకు ఎలాంటి అప్లికేషన్ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పరీక్షకు పదో తరగతి పరీక్షా రాసిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై ప్రణాళికలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- హైదరాబాద్ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు, వేసవి ఉష్ణోగ్రతలు, తాగునీటి సరఫరా ప్రణాళిక, పాఠశాల నిర్వహణ పనులపై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, రెవెన్యూ కే.సీతారామారావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 4 రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాలో ఏదైనా సమస్యలు ఉంటే, పైప్‌లైన్ లీకేజీ ఉంటే త్వరితగతిన పరిష్కరించాలన్నారు. లేదా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటిని వృధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ లేని చెంచు గుడాల ప్రదేశాలలో ట్యాంకర్ సహాయంతో నీటి సరఫరా చేయాలన్నారు. ఎంపీడీఓలు ముందే గ్రామాల వారిగా సమీక్షించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో గ్రామాలలో ఓహెచ్ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తాగునీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు పూర్తి చేసి, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద తాగునీటి సరఫరాకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వేసవి లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కలెక్టర్ తెలుపుతూ గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రథమ చికిత్స కిట్లతో పాటు సైలెన్లను అందుబాటులో ఉంచా లని డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్‌ను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మందులు, అంబులెన్సులతో వైద్య బృందాలు సిద్ధంగా ఉంచాలన్నారు. డీఈఓ గోవిందరాజులును కలెక్టర్ ఆదేశిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. రానున్న నూతన విద్యా సంవత్స రం జూన్ నాటికి పూర్తిచేసేలా ఏర్పాట్లు చేయనున్నట్లు, అందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యటించి కావలసిన వసతులను గుర్తించాలన్నారు. కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశిస్తూ రానున్న 4రోజుల్లో కేంద్రాల ను ప్రారంభించడానికి సిద్ధం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలన్నారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి రవి కుమార్, మిషన్ భగీరథ ఈఈలు సుధాకర్ సింగ్, శ్రీధర్ రావు, డీఎస్ఓ స్వామి కుమార్, డీఎం సివిల్ సప్లై బాలరాజ్, మార్కెటింగ్ అధికారిని బాలమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు

- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు అందరూ కృషి చేయాలని, లింగ వివక్ష చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పీసీ పీఎన్డీటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ(డీఎల్ ఎంఎంఏఏ) జిల్లాస్థాయి కమిటీపై వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తనిఖీలు చేయాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీల శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో సిజేరియన్లు 80శాతానికి పైగానే జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. యాక్టును అతిక్రమిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవు. ప్రైవేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్లు ఉండాలన్నారు. లైసెన్సులు రెన్యువల్‌లను ఎప్పటికప్పుడు చేయించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, ప్రైవేటు ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.




## వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

- వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష

పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ సుఖకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు మండల ప్రత్యేక అధికారులు, డివిజనల్ పంచాయితీ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 0-5ఏళ్ల లోపు పిల్లలు, 60ఏండ్ల వృద్దులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. ఉపాధి హామీ కూలీలు 12గంటల లోపు పనులు పూర్తీ చేసుకోవాలన్నారు. ఏప్రిల్, మే వేసవి తీవ్రత ఎక్కువగా వుంటుందని 12 నుండి 4గంటల వరకు బయట తిరగవద్దు బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు, క్యాప్ వంటివి వినియోగించాలన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలి, ఓఆర్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలి. ఏపీఎం, పీఓలకు ఫీల్డ్ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. పట్టణాలలో, గ్రామాలలో సన్ స్ట్రోక్‌పై విస్తృత ప్రచారం చేయాలని, ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలన్నారు. ఎస్‌హెచ్‌జీ, గ్రూపులకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి కూలీలను ఉదయం 7 నుండి 11గంటల వరకు పని కల్పించాలి. అంగన్వాడీ టీచర్స్‌కు సన్ స్ట్రోక్‌పై అవగాహన కల్పించాలన్నారు. 108 వాహనం అందుబాటులో ఉండాలని, పీహెచ్‌సీ, సబ్ సెంటర్‌లలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.

## ఓటు హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలి

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్వీప్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. యువత వందశాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18ఏండ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలనీ, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖలు ఓటింగ్ శాతం పెంచేదుకు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చున్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణి చేయాలన్నారు. ఓటు హక్కు గురించి మెస్సేజ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం కల్పించాలన్నారు. ప్రతి నియోజక పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం బృందాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తక్కువ ఉంటుందని, దానిని అధిగమిచే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు దేశంలోని ప్రతి ఒక్కరికి సమా నమని అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి దేవా సహాయం, డీఈఓ గోవిందరాజులు, డీపీఓ కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బలరామకృష్ణ రావు పదవి విరమణ

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా, జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా తమ సేవలు అందించిన ఒలిపే బలరామకృష్ణ రావు పదవి విరమణ పొందుతూ మహోత్సవాన్ని సోమవారం పెంట్లవెల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని సింగవరం గ్రామానికి చెందిన ఈయన ప్రైవేట్ ఉపాధ్యాయునిగా, తర్వాతి కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా తమ సేవలను గత 35ఏళ్లుగా విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులను వివిధ స్థానాలలో భారతదేశం నలుమూలల చేర్చిన ఉపాధ్యాయులు పదవి విరమణ పొందడం కొంత బాధాకరమన్నారు. అనంతరం బలరామకృష్ణ రావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్నందుకు కొంత బాధాకరంగా ఉందని అయినా తప్పడం లేదని తను చదువుకున్నటువంటి పాఠశాలలోనే తన పదవీ విరమణ జరగడం కొంత సంతోషకరంగా ఉందని ఆయన తమ తోటి ఉపాధ్యాయులతో తనకు ఉన్నటువంటి అనుబంధాన్ని వర్ణిస్తూ తమ యొక్క భావాలను పంచుకున్నారు. అనంతరం డీఈఓ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్ నరసింహ సివి రావు, సతీషు, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు భారతి, సుగుణను అక్రమంగా విధుల నుండి తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అధికారులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీకి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటివరకు అన్ని పనులు తప్పకుండా నిర్వహిస్తున్నా జీవో 14 ఆధారం చేసుకుని వెంటవెంటనే మూడు మెమోలు ఇచ్చి వీరి పని సక్రమంగా లేదని చెబుతూ ఎటువంటి ఆధారం లేకుండా అక్రమంగా తొలగించారన్నారు. ఎటువంటి విచారణ లేకుండా రాజకీయ కక్షలతో వీళ్లను తొలగించడం దుర్మార్గమన్నారు. రాజకీయ నాయకులు వారు తమ రాజకీయాలను చూసుకోవాలి. తప్ప ఇటువంటి చిన్న ఉద్యోగులపై కక్షలు పెంచుకొని ఉద్యోగులను నుండి సస్పెండ్ చేయించడం దుర్మార్గమన్నారు. కొల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కృష్ణారావు జోక్యం చేసుకొని వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ పెంట్లవెల్లి సెక్టార్ అధ్యక్షురాలు రమాదేవి, పద్మ, సువర్ణ, రామచంద్రమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పూరి గుడిసెలు దగ్ధం

నవ తెలంగాణ- కోడేరు.

కోడేరు మండల పరిధిలోని నాగులపల్లి తండాలో పూరి గుడిసెలు దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల కథనం మేరకు నాగులపల్లి తండాలో చంద్రు నాయక్ పూరి గుడిసెలో నివసిస్తున్నాడు. ఇంటికి తీసుకున్న విద్యుత్ విద్యుత్ తీగలు కలవడంతో మంటలు వచ్చి పూరి గుడిసెలు దగ్ధం అయ్యామని గ్రామస్తులు తెలిపారు ఇంటిలో 6 మేకపిల్లలు ఎనిమిది క్వింటాల బియ్యం బట్టలు నగదు భూమి పాసుబుక్కులు దగ్ధమయ్యాయి అన్నారు. సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. బాధితులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.



## తాండలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

- 1800 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం
- 20 లీటర్ల నాటు సార స్వాధీనం





నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడు మాన్ దీన్నే తాండ చంద్ర బండ తండా లలో సోమవారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారాను, నాటు సారా తయారీ కోసం నిలువ ఉంచిన 1800 లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేసి, ముగ్గురు ప కేసు నమోదు చేసినట్లు సిఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత నాటు సారా తయారి కోసం వస్తువులను అమ్మిన, లేదా కొన్న వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ దాడులలో నాగర్‌కర్నూల్ డీటీఎఫ్ కళ్యాణ్, ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్




**నవతెలంగాణ - నారాయణపేట టౌన్**

పార్లమెంట్ ఎన్నికలపై అవగాహన కలిగి ఎన్నికలు విజయవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ మీటింగ్ హాల్‌లో జిల్లా అధికారులతో కన్వెర్జెన్స్ మీటింగ్‌పై సమీక్షా చేస్తూ ట్రైనింగ్ టూ ఎలక్షన్ స్టాఫ్, పీఓ, ఏపీఓలకు ఈనెల 2న TSWREIS ఎర్రగుట్ట యాదగిర్ రోడ్ నారాయణ పేటలో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలని సూచించారు. ఏపిక్ కార్డులు తీసుకోరావాని ఆదే శించారు. హెల్ప్ డెస్క్‌లో ఏపీఓలు ఎపిక్ కార్డులు మంగళవారం ఇవ్వాలన్నారు. ఫారం -12 పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

## బండారు మహోత్సవాలో ఎమ్మెల్యే



**నవ తెలంగాణ - ఊట్కూర్**

మండల పరిధిలోని పెద్దజట్రం లో నిర్వహించిన శ్రీ బీరప్ప, ఎల్లమ్మ దేవి బండారు మహోత్సవాల్లో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీధర్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, రవికుమార్, ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, నాగిరెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, పెద్దజట్రం మాజీ సర్పంచ్ కథలప్ప, వెంకటేష్ గౌడ్, లింగం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, కురువ కులస్తులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మెన్



**నవతెలంగాణ - మక్తల్**

ఆదివారం రాత్రి మక్తల్ మండలం, మంథన్ గోడ్ గ్రామంలో రంజాన్ పవిత్ర మాసం సందర్భముగా నారాయణపేట జిల్లా పరిషద్ చైర్మన్ వనజా ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, పులిమామిడి మాజీ సర్పంచ్ పెద్ద సూరయ్య గౌడ్, బిల్డర్ తాయప్ప గౌడ్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవ తెలంగాణ - క్రిష్ణా**

మండల కేంద్రంలోని మహిళా సముఖ్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఇన్చార్జి ఏపీఎం బస్వరాజు కలిసి సోమవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కృష్ణ, భీమా నది పరివాహక ప్రాంతాల రైతులు రాత్రి అనక పగలు అనక కష్టాలు పడి పండించిన పంటలు దళరులు చేతులో మోసపోకుండా ఉండాలని ప్రభుత్వం, హిందూపూర్, మురహరదొద్ది గ్రామాల్లో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2203 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ రామన్న, మహిళా సమాఖ్య అధ్యక్షరాలు మారెమ్మ, సీసీ, ఏఈఓ, విఏఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ తీగలు.. పట్టించుకోని అధికారులు



**నవ తెలంగాణ - మరికల్**

మండల కేంద్రంలో దత్తనగర్ కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్న విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోయారు. ప్రమాదం జరిగితే తప్ప ముందు జాగ్రత్తగా వాటిని సరి చేసే విధంగా విద్యుత్ అధికారులు లేరని కాలనీ ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే మరికల్ విద్యుత్ అధికారులు, లైన్‌మెన్ స్పందించి తమ కాలనీలో విద్యుత్ తీగలు చేతికి అందుతున్న విధంగా వేలాడుతున్నాయని ప్రమాదం జరగక ముందే మేల్కొనాలని కాలనీ ప్రజలు తెలిపారు. వెంటనే విద్యుత్ తీగలు సరి చేయని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బీరప్ప బండారు మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే



**నవ తెలంగాణ - ఊట్కూర్**

మండలం పెద్దజట్రం గ్రామంలో బీరప్ప బండారు మహోత్స కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కురువ కులస్తులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## పార్థివ దేహాన్ని నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**నవ తెలంగాణ - ఊట్కూర్**

మండల పరిధిలోని పెద్దజట్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హనుమంతు కొన్ని రోజులుగా తీవ్ర అవస్థతకు గురై మరణించడంతో మృతుని కుటుంబానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెళ్లి హనుమంతు పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మెడికల్ కళాశాల సిబ్బంది నియామకం : కలెక్టర్



**నవ తెలంగాణ - నారాయణపేట టౌన్**

జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సిబ్బంది నియామకం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ హాల్లో నారాయణపేట మెడికల్ కళాశాల కొరకు తాత్కాలిక ఉద్యోగుల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మెడికల్ కళాశాలలోని పోస్టులకు నోటిఫికే షన్ ద్వారా ఇవ్వాలన్నారు. జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయాలన్నారు. ఎంతమంది అవసరం ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. మెరిట్ ప్రకారం ఇవ్వాలని రోస్టర్ పద్ధతిన చూడాలన్నారు. జిల్లా ఎంపిక కమిటీలో కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎంహెచ్ఓ, వెటర్నరీ, సోషల్ వెల్ఫేర్ అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, డీఎంహెచ్ఓ డాక్టర్ కే.సౌభాగ్యలక్ష్మి, సూపరింటెండెంట్ రంజిత్ కుమార్, ఆర్ఎంఓ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రెవెన్యూ అదనపు కలెక్టర్

నారాయణపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నారాయణపేట జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. 2023-24 యాసంగి సీజన్‌లో జిల్లాలో 1,35,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేసిందని, అందుకు అనుగుణంగా వరి ధాన్యం కొనేందుకు జిల్లాలో మొత్తం 123 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సివిల్ సప్లై డీఎస్ఓ సుదర్శన్ తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగానే శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో సింగారం క్రాస్‌రోడ్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారని తెలిపారు. జిల్లాలోని మరికొన్ని



ప్రాంతాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏ-గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2203 సాధారణ రకానికి రూ.2183 ధరలు లభించే అవకాశం ఉందని డీఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం దేవదాస్, సివిల్ సప్లై శాఖ అధికారులు, పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి

- తెలంగాణ వ్య.కా.సం. డిమాండ్

**నవ తెలంగాణ - నారాయణపేట టౌన్**

ఉపాధి హామీ పథకంలో 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట మండలం పరిధిలోని కోటకొండ గ్రామ పరిధిలో నర్సప్పపల్లి చెరువు (ఈడిగివారి కుంట) లో జరుగుతున్న ఒండ్రుమట్టి పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలన్నారు. కూలీలకు అందే సౌకర్యాల గురించి వారికి అందుతున్న కూలీ డబ్బులు వారికి ప్రభుత్వం నిర్ణయించిన కూలీ, అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని చేసే ఉపాధి కూలీలకు మస్టర్లు, పేస్లిప్‌లు ఇవ్వడం లేదని, దీని వల్ల వారికి ఎంత కూలి పడుతుందో కూడా తెలుసుకునే అవకాశం లేదని, రేపు కూలీల ఖాతాలలో డబ్బులు పడకపోతే అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడానికి ఆధారం కూడా ఉండదన్నారు. కూలీలకు పనిచేసే ప్రదేశాలలో మంచినీరు, సేద తీరడానికి టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టె కనీస



సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. గత సంవత్సరం పని చేసిన ఉపాధి కూలీల డబ్బులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభమై 5 వారాలు గడిచిన ఇప్పటికి ఒక్క రూపాయి కూడా కూలీల ఖాతాలో పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన 15 రోజుల లోపు కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, ఇప్పటి వరకు కూలీల ఖాతాలలో డబ్బులు జమ చేయడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనిలో కనీస కూలి 277 ఉంది. సంఘం పోరాటం ఫలితంగా రూ.300 పెరిగింది. ఇప్పటికీ 150 రూపాయలు కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలకు సంబంధం లేకుండా రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. ప్రభుత్వాలు కూలీల ఖాతాలలో డబ్బులు జమ చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నదని విమర్శించారు. చాలా మంది కూలీలకు జాబ్ కార్డులు లేవని, వారు పని చేసిన వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని, కాబట్టి కొత్త జాబ్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వేసవి కాలంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సు 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రూ.10 లక్షలు ఇన్సురెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, పనిముట్లు, ప్రథమ చికిత్స కిట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాలకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి దస్తప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా నాయకులు కృష్ణయ్య, చెవుల భగవంతు, తీగల రఘు, వేపూరి సుజాత, ప్యాట నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ వెటర్నరీ సెంటర్ లో డాక్టర్ల కొరత

- ఊట్కూర్‌కు 10 నెలల నుండి ఇంచార్జి డాక్టర్ దిక్కు

**నవ తెలంగాణ - ఊట్కూర్**

ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లో గత 10 నెలల నుండి ఇన్చార్జి డాక్టర్‌తో కొనసాగుతుంది. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లో ఉన్న డాక్టర్ డిప్టేషన్ పై మరికల్ కు వెళ్లడంపై ఇక్కడ డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉంది దీనితో నర్వ మండలానికి చెందిన పశువుల డాక్టర్ ఊట్కూర్ ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇన్చార్జి డాక్టర్ వారంలో ఒకసారి వచ్చి పోతున్నారని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా మరోపక్క మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లో దాదాపు రెండు సంవత్సరాల నుండి డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. వీపీ పోస్టు ద్వారా ప్రైమరీ వెటర్నరీ సెంటర్ కొనసాగుతుంది. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న వీపీ మెడికల్ సెలవు తీసుకోవటం జరిగిందని, ఓఎస్ ఉన్నారు. రెండు రోజులకు ఒకసారి మక్తల్ నుండి ఇంచార్జి వీపీ వచ్చిపోతున్నట్లు సమాచారం. ఇలా ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లు కొనసాగుతున్నాయి. సంవత్సరాల తరబడి డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో పశువుల పెంపకదారులు ఇబ్బందులు పడుతున్నారు పశువులకు రోగాలు వచ్చిన సరైన చికిత్స అందని పరిస్థితి లేకపోలేదని పెంపకదారులు ఆందోళన చెందుతున్నారు





**సబ్ సెంటర్లలో..**

మండల పరిధిలోని బిజ్వార్, పులిమామిడి, ఎడవెల్లి గ్రామాలలో పశువుల సబ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో సిబ్బంది కొరత ఏర్పడిందని తెలుస్తుంది. పశువుల సబ్ సెంటర్లో ఉన్న సిబ్బంది కూడా డిప్యూటేషన్‌లపై కొంతమంది వెళ్లినట్లు సమాచారం. దీనితో సబ్ సెంటర్లలో సిబ్బంది కొరత కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు, పశువుల పెంపకదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శాంతియుతంగా ఎన్నికల కోసమే పోలీస్ కవాతు : ఎస్సై

**నవ తెలంగాణ - మరికల్**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని మరికల్ ఎస్సై మురళి తెలిపారు. మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పసుపుల, ఎలిగండ్ల గ్రామాలలో ఎస్సై మురళి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు సోమవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం



**నవ తెలంగాణ - నారాయణపేట టౌన్**

వేసవిలో దాహం తీర్చడం మహా భాగ్యం శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్ పురోహిత్ వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చడం మహా భాగ్యం అని శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతనంద పురోహిత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్‌లో 1981-83 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతా నంద్ పురోహిత్ మాట్లాడుతూ వేసవిలో పట్టణానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వేసవి తాపానికి కొన్ని మంచినీళ్ళు అడుగుతారని అన్నారు. కానీ భోజనం ఎవరు అడగరని వారి దహని తీర్చడానికి చలివేంద్రాలు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు కే.భీమయ్య గౌడ్, రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ గత ఏడాది నుంచి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చలివేంద్రం ద్వారా ప్రజల దాహం తీరుస్తుందని తమకు ఎంతో సంతృప్తి నిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, బీవీఎస్.రెడ్డి, మెలగిరి కాంబ్లే, సత్యనారాయణ, సత్య నారాయణ రెడ్డి, గోపాల్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జాతర కడపత్రం విడుదల



**నవతెలంగాణ-మక్తల్**

మక్తల్ నియోజకవర్గం అంబేద్కర్ నగర్‌లో పూలే, అంబేద్కర్ 4వ జాతర కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ కర్రే అంజి మాదిగ మాట్లాడుతూ ఏప్రిల్ 27న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్‌లో పూలే, అంబేద్కర్ 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. జాతరకు సంబంధించిన కడపత్రాలు విడుదల జాతరకు ప్రొఫెసర్ జానపద కళాకారులు మేధావులు, వివిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారు. కావున పూలే, అంబేద్కర్‌ల జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట పాట మాటతో జాతర కొనసాగుతుంది. కనుక మక్తల్ మండల దళితులు, బహుజనులు, వివిధ సంఘాల నాయకులు పూలే, అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాం. కార్యక్రమంలో పూలే, అంబేద్కర్ 4వ జాతర మక్తల్ నియోజకవర్గం నాయకులు, బాల్‌రాజు, సుదర్శన్, వెంకటేష్, శీను, నర్సింహులు, అంజి, కురుమూర్తి, రాజు, ఆనంద్ పాల్గొని కరపత్రం విడుదల చేశారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల్
మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

## రైతన్న ఘోస- కృష్ణన్న భరోసా



నవతెలంగాణ - ధరూర్

రైతన్నలకు భరోసా ఇస్తానని గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామంలో సాగునీరుకు విద్యుత్ అందక ఎండిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 20 వేల పంట నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలంటూ డి మాండ్ చేశారు. పంట నష్ట పోయిన రైతన్నలకు భరోసా కల్పిస్తూ నియోజకర్గ పర్యటన చేపట్టానన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాములుకు ఘన సన్మానం

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

రాములు ఉద్యోగులు నిబద్ధతతో ప్రజలకు అందించే సేవలు ఎప్పటికీ గుర్తుండపోతాయని అదనపు కలెక్టరు (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు.గద్వాల పుర కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా రాములును పనిచేసే పదవి విరమణ సోమవారం పొందారు.

అనంతరం రాము లును ఐడిఓసి లోని తన ఛాంబర్ లో సన్మా నించారు. రాములు శేష జీవితం అయు రారోగ్యాలతో, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చిన కరువు :ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పంటలెండి రైతులు అరిఘోస పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇది వచ్చిన కరువు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. **ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు సరైన నీళ్లు కరెంటు లేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఆత్మహత్యలను పురుగుల మందు తాగి మరణించేవారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు రైతుల కష్టాలను చూసిన నాయకుడు కేసీఆర్ గారు రైతుల కోసం తెలంగాణ రాష్ట్రానికి సాధించుకొని రైతులు అభివృద్ధి చెందారు కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు కెసిఆర్ గారి పాలనలో మొదట వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడం జరిగింది. దేశానికి వెన్నెముక్క లాంటి వాడు రైతని కేసీఆర్, ఎల్లప్పుడు అనేవారు రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించి రైతులు ఆర్థికంగా ఎదడానికి కృషి చేయడం జరిగింది.. అదేవిధంగా రైతులకు ఉచిత 24 గంటల కరెంటు అందిస్తూ సాగునీరు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు అందించి ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరిగింది. అనుకోని సందర్భంలో రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పాలు కాకుండా ఉండడానికి రైతు బీమా ద్వారా ప్రభుత్వమే ఇన్సూరెన్సు కట్టి ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన రైతు పక్ష నాయకుడు కేసీఆర్‌ని పేర్కొన్నారు.కానీ ఇప్పుడు ఎన్నికల సమయంలో అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని, కరెంట్



కష్టాలు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తాన్న ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రూణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతలను పూర్తిగా ఆగం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ.20వేల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది రైతులను ఏమాత్రం కూడా పట్టించుకున్న పాపానా పోలేదు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఏ రోజు కూడా రైతులు గురించి ఆలోచన కూడా చేయలేదు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉంది నీళ్లు ఉన్నాయా కరెంటు ఉన్నాయిగా అనే విషయాన్ని ఏనాడు కూడా మంత్రులతో గానీ అధికారులతో గానీ స్థానిక కాంగ్రెస్ నాయకులతో గానీ చర్చించలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీ లో బలోపితం చేయడం కోసమే ఇతర పార్టీల నాయకులకు ప్రలోభాలు పెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కేసీఆర్ రైతుల కోసం రైతు బంధువుని విడుదల చేస్తానంటే వాటిని అడ్డుకోవడమే కాకుండా రైతులకు ఇప్పటివరకు రైతుబంధు నిధులను విడుదల చేయ లేదు. రైతులకు సరైన కరెంటును విద్యుత్ను అందించడం లేదు నీళ్లు కరెంటు లేక రైతుల పొలాలు ఎండిపోవడం జరుగుతుంది. 100 రోజుల పాలనలో రైతులు 200 మందికి పైగా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇది రైతులు ఆత్మహత్యలు కాదు ప్రభుత్వ హత్యలని స్పష్టం చేస్తున్నాను. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కరువు కాటకాలకు నిలమైనది ఈ ప్రాంతంలోని రైతులు జీవనోపాధి కోసం కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా జీవించేవారు. మరొకసారి ఆ పరిస్థితి పునరావృతమౌతుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అని స్పష్టం చేశారు.గతంలో కెసిఆర్ గారి పాలనలో నీళ్ల ఇబ్బంది ఉంటే కర్ణాటక నుండి నీటిని ఐదు టీఎంసీల వరకు తీసుకోవడం జరిగింది. మీరు కూడా వెంటనే కర్ణాటక రాష్ట్రంలో కూడా మీ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి సీఎం గారు కర్ణాటక ప్రాంతం నుండి ఈ ప్రాంతం రైతులకు నీళ్ల అందించే విధంగా వెంటనే ఐదు టీఎంసీలను నీటిని పంపింగ్ చేసుకొని రైతులకు పొలాలకు సాగునీరు అందించే విధంగా ప్రయత్నించాలని కోరారు.ఏ గ్రామాలు పంటలు ఎన్ని ఎకరాలు ఎండిపోయాయో వారి పూర్తి సమగ్ర వివరాలు తెలుసుకొని సమన్వయంతో రైతులకు ఆదుకునే విధంగా ఎండిపోయిన వరి పంటలకు వెంటనే ప్రతి ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి లేకపోతే భవిష్యత్తులో తిరిగివమైన పరిణామాలను ఎదుర్కొనే విధంగా ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి రైతుల పక్షాన రైతుల పక్షాన పోరాడానికైనా అన్ని విధాలుగా రైతులను ఆదుకునే విధంగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల పక్షాన్ని నిలబడి రైతులను ఆదుకునే తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, రఘు వర్ధన్ రెడ్డి, వెంటన్న గౌడ్, యుగేందర్‌గౌడ్,రాజేష్, చంద్రశేఖర్, కృష్ణ, గోపి గోకరయ్య శేఖర్ , టీచర్ గోవిందు, రంగారెడ్డి, శేఖర్ నాయకులు కార్యకర్తలు, రైతులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



నవతెలంగాణ - మక్తల్

ఏప్రిల్ 1,2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాతూ ఉపాధ్యాయుల పదోన్నతులకు అనేక అడ్డంకులు సృష్టించడం వల్లఎంతోమందిఉపాధ్యాయులు పదోన్నతులకు నోచుకోకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో బాధాకరమన్నారు.ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న ఉపాధ్యాయులను టెట్ రాయమని షరతు విధించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు,మండల గౌరవ అధ్యక్షులు భీమ్ రెడ్డి,మక్తల్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్ ,తపస్ మండల నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుభాన్ ఘన సన్మానం



నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని గ్రామ పంచాయతి కార్యదర్శి శుభాన్నిటి వలన బదిలీపై వెళ్లారు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు ఈ సన్మాన కార్యక్రమానికి గ్రామస్తులు యువకులు పెద్దలు హాజరయ్యారు. అనంతరం పెంచికలపాడు గ్రామస్థులు మాట్లాడుతూ 3 సంవత్సరాలు పెంచికలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా నిధులు నిర్వహించి బదిలీ వెళుతున్న సందర్భంగా అభివృద్ధి పరంగా 3 సంవత్సరాలు ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలు అందిస్తూ అందరిని కాలుపోకొని పోయి 3 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసి నేడే బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామస్తులు యువకులు గ్రామ ప్రజలు సన్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి సుభాన్ మాట్లాడుతు 3 సంవత్సరాలనుండి నాకు అన్నీ విధాలుగా గ్రామ ప్రజలు యువకులు రాజకీయ నాయకులు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు.కార్యక్రమములో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు హాలింపాషా, సత్యం ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందు, ఆకుల శంకర్, వడ్ల రాఘవేంద్ర, జలల్, గౌస్, తిరుమలేష్, తిప్పన్న, అమీర్ పాషా, ఖాదర్ పాషా, తజీమ్,రాముడు, చందు,పలయ్య, గోవిందు, కృష్ణ, రాముడు, సమీర్,తదితరులు పాలుగోన్నారు

## ఎస్పీ కార్యాలయానికి 6 ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సోమవారం ప్రజావాణి (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ దినం) సందర్భంగా జిల్లా లో వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి 6 ఫిర్యాదులు రావడం జరిగింది. పిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా విన్న జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ ,%క్మీరా% గారు వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్ లకు, ఎస్సై లకు ఆదేశించడం అయినది. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవలసిందిగా వారికి సూచించడమైనది. మరియు ప్రజలు తీసుకు వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేకూర్చే ఏ ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్- 100 కి కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా మంగళవారం ఉదయం 7:00 గంటలకు స్థానిక కృష్ణవేణి చౌక్ నుంచి (ఓల్డ్ బస్టాండ్) వరకు 5వరకు రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం

నవతెలంగాణ -మక్తల్

బుధవారం 9 గంటలకు లయన్స్ సేవా భవన్ నందు అధ్యక్షులు బి అంబాదాసు రావు అధ్యక్షతన లైన్ అనుగొండ శ్రీనివాసులు డిస్టిక్ విజన్ చైర్మన్ ఆధ్వర్యంలో,ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించనున్నట్టు రామ్ రెడ్డి అన్నారు. శిబిరంలో అర్హులైన వారికి రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఏనుగొండ మహబూబ్‌నగర్‌కు తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేయబడునని తెలిపారు. ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలి వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావాలి

## వామపక్ష పార్టీల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**జోగులాంబ గద్వాల:** ఈనెల 13న టీఎన్జీవో భవనంలో జరిగే వామపక్షాల జిల్లా సదస్సు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం),సీపీఐ, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శులు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 11 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ నియంతృత్వ కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా క్యాంపియన్ నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈనెల 13న గద్వాలలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీల శ్రేయోభిలాషులు, అభ్యుదయవాదులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు గత పది సంవత్సరాల బీజేపీ పాలన ప్రతిపక్ష పార్టీలపై కొనసాగిస్తున్న నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా దేశ సమగ్రత కోసం ప్రజాతంత్ర హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణకు కోసం జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు బిజెపి పాలకులు సమాజంలోని వివిధ వర్గాల మధ్య వైశామ్యాలను పెంచి సమాజ విభజనకు బాటలు వేశారని అన్నారు బీజేపీ పాలన మొత్తం నియంతృత్వం, నిరంకుశత్వం అధికార కేంద్రీకరణ సమాఖ్య వ్యవస్థకు తుట్లు పొడవటం వంటి అప్రజాస్వామిక విధానాలకు



పాల్పడిందన్నారు. ఒకే ఎన్నిక ఒకే పార్టీ, జమిలి ఎన్నికలు నినాదంతో ముందుకు వెళ్తున్న బిజెపికి వచ్చే సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పకపోతే దేశానికి జరిగిన నష్టాన్ని ఊహించడం కూడా కష్టమన్నారు,. రాజ్యాంగమౌనిక విలువల పునాదులను ధ్వంసం చేస్తున్న బిజెపి అరాచక పాలన అడ్డుకోకపోతే తీవ్ర నష్టం వాటిల్లోందన్నారు దేశ సమగ్రత రాజ్యాంగ పరిరక్షణ కోసం పరిరక్షణ కోసం జరిగే వామపక్షాల సదస్సును వామ పక్షవాదులు, అభ్యుదయవాదులు, మేధావులు, హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో ఏ వెంకటస్వామి, బి ఆంజనేయులు, కృష్ణ,వివి నరసింహ,ఉప్పేర్ నరసింహ, ఉప్పేర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం యంత్రాలపై అవగాహన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక ఎంఏయల్డి కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నాడు ఉదయం 6:00 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు ఫారం - 12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పి ఓ లకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు , మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగా సమస్యలు పరిష్కరించండి:ఎస్ఎఫ్ఐ

**జోగులాంబ గద్వాల:**జిల్లా లో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగం చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ డిమాండ్ చేశారు సోమవారం స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యలో నాణ్యత ప్రమాణాలు దిగజారి ఎస్సీ ఎస్టీ బీసీలు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఐటిఐకూ సొంత భవనం భవన నిర్మాణం జరగకుండా ఆపుతున్నారని దీనివల్ల సాంకేతిక విద్యను పేద వర్గాలకు దూరం చేసే కుట్ర జరుగుతుందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న బాలసదనం గత కొన్ని సంవత్సరాల క్రింద 120 నుంచి 130 మధ్యలో ఉన్న విద్యార్థుల సంఖ్య నేడు 20 నుంచి 30 సంఖ్యకు తగ్గడానికి ప్రభుత్వం అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగానే సొంత భవనం నిర్మించకుండా అనాధలకు అణగారిన వర్గాలకు విద్యను దూరం చూసే కుట్ర జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించ నిర్మించకపోవడం వల్ల ఇప్పటికి కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాల్సిన దుర్మార్గ పరిస్థితి నెలకొని ఉందన్నారు. గురుకులాల్లో నాసి రకమైన భోజనం పెడుతున్నారని ఎక్కడెక్కడ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీజీ కళాశాలకు అదనపు కోర్సులు ప్రవేశపెట్టకుండా కేవలం భవనం నిర్మించిన అంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావన్నారు. పెండింగ్




లో ఉన్న స్కాలర్షిప్ లో ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను ప్రైవేట్ యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా ఆంజనేయులు ,కో కన్వీనర్‌గా శివ సభ్యులుగా పరుశురాం, శైలేష్ ,ప్రదీప్, అనిల్ ,నిఖిల్ ,కిరణ్, రాకేష్, వినోద్, అనిల్, సూర్య ,అర్జున్ దామోదర్ లతో 14 మందితో నూతన కన్వినింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై విద్యారంగా ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## అపరిశుభ్రంగా హోటల్లు ..?

- నాణ్యతలేని ఆహార పదార్థాలు
- ధరలపై ఇష్టరాజ్యం
- అధికారులు పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ- ఉండవల్లి

అల్లంపూర్ చౌరస్తాలో పుట్టగొడుగు లాగా హోటల్ వెలిశాయి. దాబాలు కూడా నెలకొల్పడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చినవారు ప్రయాణికులు దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు హెూటల్లో భోజనం చేసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధాధికారులు పరిశీలన చేసి హోటల్లో భోజనాలు పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని వినియోగదారులు కోరుతున్నారు. అపరిశుభ్రతమైన ఆహార పదార్థాలు. చౌరస్తాలోని హోటల్లో ఆహార పదార్థాలు ఆకుకూరలు కూరగాయలు పుచ్చు పడినట్టు తెచ్చి వండించే పరిస్థితి ఉన్నాయి. నాణ్యత లేని కూరగాయలు ఆహారాలతో భోజనా దారులు తిని అనారోగ్యాలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఉదయం పూట టిఫిన్ కూడా అపరిశుభ్రంగా ఉంది. మధ్యలో ప్లేట్లో గ్లాసులు నీళ్ల టేబుల్స్ పరిసరాల పరిశుభ్రత లేకపోవడంతో దుర్వా సన మధ్యన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.



రేషన్ నుంచి బియ్యాన్ని సేకరించి. హెూటల్లో ఆహార పదార్థాలు వండుతున్నారు. వసతులు లేక ఇబ్బందులు. హెూటల్లోనూ వచ్చిన వినియోగ దానికి వాష్ రూమ్ మరుగుదొడ్ల వంటివి ఏర్పాటు గా ఉండాలి ఏమి లేకుండానే ఇష్టం సారంగా వ్యాపారం సాగిస్తూ జేబులింపుకోవడం తప్ప వినియోగ దారునికి మేలు చేసే పరిస్థితులు కనబడడం లేదు.ప్రయాణించే ప్రయాణికులు సైతం వాహనాలు ఆపుకొని రాత్రి వేళలో దాబాల ముందు బాస చేసే దుస్థితి ఏర్పడింది. రోడ్డుకి ఇరువైపులా ఇబ్బందులు ఏర్పడడం వలన అనేక రోడ్డు ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధి కారులు పర్యవేక్షణ చేసి రోడ్ల వెంబడి ఉన్న వాహనాలను తనిఖీలు చేసి విని యోదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**అధిక ధరలు.:** హోటల్లో అమ్మే వస్తువుల పైన అధిక ధరలు ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ వా సులు చేస్తూ నా పట్టించుకునే నాధుడే కరువైన విమర్శలు ఉన్నాయి. టీ అమ్ముతే 20 నుంచి 30 దాకా వసూలు చేస్తున్నారు. భోజనాల దగ్గర వంద నుంచి 120 రూపాయల వరకు వసూలు చేస్తు న్నారు. ఇవే మన అడుగుతే అంతే వసూలు చేసే దని డిమాండ్ గా చెప్పడంతో ఏమి చేయలేని పరిస్థి తుల్లో డబ్బులు ఇచ్చి వెళ్లి వస్తున్నట్లు వినే దారులు పేర్కొన్నారు. అధికారులు పర్యవేక్షణ చేసి దుకాణాల్లో కొనసా గుతున్నాం అక్రమాలపై చర్య లు తీసుకోవాలని వినియోదారులు కోరు తున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు ఆరోగ్యంగా ఉండాలంటే మనం తినే ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉండాలి. వ్యాపారస్తులు తమ సంపాదన లాభాజంగా ఆశించి. నెట్టు నిలువునా నిలుపుదొబడి చేస్తున్న అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఆకలి తప్ప ఈయాల మధ్యన కడుపు నింపుకోవడానికి రుచి పక్షి లేకున్నా తింటున్నారు. భోజనం హోటల్లోనూ పరివేక్షణ చేయాల్సిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో భోజన హోటల్లో వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు లాగా దోచుకుంటున్నారు. ఇదేమిట అని అడుగుతే ఇష్టమైతే తిను లేకుండా లేదని దండన పెడుతున్నారు. ఆకలి ద పీకల మధ్యన ఉండలేక ఆకలిని చల్లార్చుకోవడానికి గత్యంతరం లేక తినే పరిస్థితి ఏర్పడుతుంది.

## నిబంధనలకనుగుణంగా దాన్యం కొనుగోలు




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యంను నిబంధనల ప్రకారం తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే దాన్యం తేమశాతం 17 లోపు ఉండేలా చూసు కోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరించా లన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారని,రైతులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత సిబ్బంది సహకరి ంచాల న్నారు.రైతులు తమ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యమును సంబంధిత ఏఈఓ లు పరిశీలించాక టోకెన్ (రసీదు) రాసి ఇవ్వాలన్నారు. ధాన్యాన్ని రైతులు కొను టగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం చేయించుకోవాలన్నారు. క్వింటాలుకు కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ' రకం రూ.2203, సాధారణ రకానికి రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లో తమ ధాన్యాన్ని ప్రమాణా లకు అనుగుణంగా శుభ్రపరచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చూడాలన్నారు.ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు కొనుగోలు రసీదు పొందా లన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఓ నర్సింగ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఎఓ , ఎ ఓ ,కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.